# CAREER DEVELOPMENT CENTER

## PRESS COVERAGE FOR ADITYA TRADING SOLUTIONS DRIVE ON 05-11-2016

### క్యాంపస్ డ్రైవ్‌లో ఎంపిక



ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులతో సంస్థ ప్రతినిధులు

**తిమ్మాపూర్, నమస్తే తెలంగాణ:** మండలంలోని శ్రీ చైతన్య ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూట్స్‌లోని కెరీర్ డెవలప్‌మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో ఆదిత్య ట్రేడింగ్ సొల్యూషన్స్ నిర్వహించిన పూల్ క్యాంపస్ డ్రైవ్‌లో 10 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల సెక్రెటరీ, కరస్పాండెంట్ ముద్దసాని రమేశ్‌రెడ్డి తెలిపారు. ఈ డ్రైవ్‌కు శ్రీ చైతన్య విద్యాసంస్థలు, జిల్లాలోని అన్ని కళాశాలల నుంచి సుమారు 200 మంది విద్యార్థులు హాజరైనట్లు చెప్పారు. రాత పరీక్ష, గ్రూప్ డిస్కషన్, హెచ్ఆర్ రౌండ్స్ అనంతరం వీరిలో నుంచి 10 మందిని ఎంపిక చేశారని తెలిపారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి కమ్యూనికేషన్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్‌పై పట్టు సాధించాలనీ, అప్పుడే తగిన ఉద్యోగం లభిస్తుందన్నారు. ఎంపికైన వారు హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నంలో ఉద్యోగం చేయాల్సి ఉంటుందని ఆదిత్య ట్రేడింగ్ సొల్యూషన్స్ రీజనల్ మేనేజర్ మునిశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీడీసీ ఇన్‌చార్జి డాక్టర్ జీ వెంకటేశ్వర్లు, కోఆర్డినేటర్స్ జీ రమేశ్, చంద్రసేనచారి, జీ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ కరీంనగర్ Sat, 05 November 2016
epaper.namasthetelangaana.com//c/14412158

**NAMASTE TELANGANA ON 05-11-2016**



ఎంపికయిన విద్యార్థులతో అధ్యాపకులు

### శ్రీచైతన్యలో ప్రాంగణ నియామకాలు

**అలుగునూర్, న్యూస్‌టుడే:** తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీ కాలనీలోని శ్రీ చైతన్య యంత్ర కళాశాలలో కెరీర్ డెవలప్‌మెంట్ సెంటర్ ఆధ్వర్యంలో ఆదిత్య ట్రేడింగ్ సొల్యూషన్స్ నిర్వాహకులు శుక్రవారం ప్రాంగణ నియామకాలు ఏర్పాటు చేశారు. ఇందులో 10 మంది విద్యార్థులు ఎంపికయినట్లు కళాశాల కార్యదర్శి ముద్దసాని రమేష్‌రెడ్డి తెలిపారు. జిల్లాలోని వివిధ కళాశాలలకు చెందిన ఎంబీఏ విద్యార్థులు సుమారు 20 మంది ఈ నియామకాల్లో పాల్గొనగా పలు రకాల పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ డాక్టర్ చలం, డాక్టర్ ప్రసాద్‌రాజు, ఆదిత్య ట్రేడింగ్ సొల్యూషన్స్ రీజినల్ మేనేజర్ మునిశేఖర్, సీడీసీ ఇన్‌ఛార్జి వెంకటేశ్వర్లు, సమన్వయకర్త రమేష్, చంద్రసేనాచారి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

**EENADU ON 05-11-2016**

# ఆదిత్య ట్రేడింగ్ సోలుషన్స్‌కు 10 మంది శ్రీచైతన్య విద్యార్థుల ఎంపిక

**నవతెలంగాణ, తిమ్మాపూర్**

మండలంలోని శ్రీచైతన్య ఎడుకేషనల్ ఇనిస్టిటూషన్‌లోని కెరీర్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో 'ఆదిత్య ట్రేడింగ్ సొలుషన్స్' నిర్వహించిన క్యాంపస్ డ్రైవ్‌లో 10 మంది విద్యార్థులు ఎంపికైనట్టు కళాశాల కార్యదర్శి ముద్దసాని రమేష్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆదిత్య ట్రేడింగ్ సోలుషన్ రీజనల్ మేనేజర్ ముని శేఖర్ మాట్లాడారు. ఈ డ్రైవ్‌లో ఎంపికైన విద్యార్థులకు సంవత్సరానికి జీతం రూ. 1.5 లక్షల నుండి 2లక్షల, ఇన్సెంటివ్స్ ఉంటుందన్నారు. హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నంలో ఉద్యోగం చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. కళాశాల కార్యదర్శి ముద్దసాని రమేష్‌రెడ్డి మాట్లాడుతూ.... కమ్యూనికేషన్ స్కిల్స్, సాఫ్ట్‌స్కిల్స్‌పై పట్టు సాధించినప్పుడు మంచి ఉద్యోగం పొందవచ్చున్నారు. ఈ డ్రైవ్‌లో 200 విద్యార్థులు పాల్గొనగా రాత పరీక్ష, గ్రూప్ డిస్కషన్, హెచ్‌ఆర్‌రౌండ్ నిర్వహించి 10 మంది విద్యార్థులను ఎంపికచేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ డాక్టర్ మధుసూదన్‌రెడ్డి, ప్రిన్సిపాల్స్ డాక్టర్ చలం, డాక్టర్ ప్రసాద్, సీడీసీ ఇన్‌చార్జీ జి. వెంకటేశ్వర్లు, కో ఆర్డినేటర్లు రమేష్, చంద్రసేనచారి, అశోక్, విద్యార్థులు పాల్గొన్నారు.



**ఆదిత్య ట్రేడింగ్ సోలుషన్స్‌కు ఎంపికైనా విద్యార్థులు**

కరీంనగర్ Sat, 05 November 2016
epaper.navatelangana.com//c/14412322

**NAVA TELANGANA ON 05-11-2016**